

## ఎస్ఎల్‌బిసి సొరంగంలో సమన్వయంతో పనిచేస్తున్న సహాయక బృందాలు

2

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 19, మార్చి 2025 | పేజీలు: 04

# పాలకుర్తి సమస్యలు పరిష్కరించండి





- అసెంబ్లీలో ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి
- నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రస్తావన
- పాలకుర్తి బస్టాండ్ అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రసంగం..
- చెన్నూరు రిజర్వాయర్ అభివృద్ధిపైనా..

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-18:

**పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఈరోజు** అసెంబ్లీలో తన నియోజకవర్గంలోని పెద్దవంగర మండలం మరియు పాలకుర్తి మండలాలకు సంబంధించిన అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించి ప్రస్తావించారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, తక్షణ పరిష్కారం కోసం అధికారులను మంత్రివర్గాన్ని కోరారు.. పెద్దవంగర మండలం 2016లో ఏర్పడినప్పటి నుంచి అత్యవసరమైన మౌలిక వసతుల కొరత ఎదుర్కొంటోంది. మండల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం నిర్మాణానికి నిధుల ద్వారా రూ.1 కోటి మంజూరైనప్పటికీ, పూర్తికాలేదు నిర్మాణం పూర్తికావాలంటే ఇంకా నిధులు అవసరం ఉందని పనులు నత్తనడకన సాగుతున్నాయని, నిధులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలానికి అవసరమైన, వ్యవసాయ శాఖ కార్యాలయాలు ఇప్పటివరకు నిర్మించబడలేదు. అధికారులు అద్దె భవనాల్లో పని చేయడం వల్ల ప్రజలకు తగిన సేవలు అందడం లేదు.. వీటి నిర్మాణానికి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

### పాలకుర్తి బస్టాండ్ అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రసంగం..

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంగా ఉండే పట్టణానికి తగిన మౌలిక సదుపాయాలు కలిగిన బస్టాండ్ అవసరం. ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ప్రాంగణం చిన్నదిగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పాలకుర్తి ఒక ప్రధాన మార్గం గుండా వెళ్లే పట్టణం కావడంతో ఇది ఎంతో మంది ప్రయాణికులకు మేలు చేసే ప్రాజెక్ట్ అన్నారు. అందుకే ఈ ప్రాజెక్ట్ కోసం తక్షణమే నిధులు మంజూరు చేసి, పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

### చెన్నూరు రిజర్వాయర్ అభివృద్ధిపైనా..

చెన్నూరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది. ఈ రిజర్వాయర్ పూర్తి అయితే పాలకుర్తి నియోజకవర్గం లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించవచ్చు అని అన్నారు.



4

## మాదిగల పక్షపాతి.. సీఎం రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్ఆర్‌మోహన్

## అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణను పరామర్శించిన సీఎం, డిప్యూటీ సీఎం

వివరాలు 02లో..












# ఎస్ఎల్‌బిసి సొరంగంలో సమన్వయంతో పనిచేస్తున్న సహాయక బృందాలు

- ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మర్చి 18:**

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట ఎస్ఎల్బీసీ సొరంగంపై ఉన్నతాధికారుల సమక్ష సమావేశంలో డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, మంగళవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోని ప్రమాదం సంభవించిన ప్రదేశంలోకి ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు మంగళవారం ఉదయం కేరళకు చెందిన కడా వర్ డాగ్స్ స్క్వాడ్ టన్నెల్ లోకి వెళ్లినట్లు అధికారులు తెలిపారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలు పై సహాయక బృందాల ఉన్నతాధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షించి, సహాయక చర్యల వేగవంతానికి పలు సూచనలు చేసినట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ యొక్క ఫ్లాట్ ఫాం భాగాలని కత్తిరించే పనులు వేగంగా జరుగుతున్నాయని, సమాంతరంగా టిబిమ్ పై నున్న మట్టిని తొలగించే పనులు రెట్టింపు వేగంతో సహాయక బృందాలు పూర్తిస్థాయిలో 24 గంటలు సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. టిబిఎంను కత్తిరించిన భాగాలను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ, లోకో ట్రైన్ ద్వారా బయటికి పంపిస్తున్నట్లు ,మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాల వారీగా సహాయక చర్యలు చేపడుతూ, సమన్వయంతో పనులు కొనసాగుతున్నాయని, తెలియజేశారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ( జిఎస్ఐ ) అధికారులు టన్నెల్ ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించి, భూగర్భ నిర్మాణం, భూస్థాయిల మార్పులు, టన్నెల్ మట్టిపెళుసు స్థితి, నీటి ప్రవాహం, ప్రభావం, వంటి అంశాలపై అక్కడి భూగర్భ పరిస్థితులను విశ్లేషించారు. అధ్యయనం అనంతరం, వారు సహాయక చర్యలను మరింత సమర్థంగా ముందుకు తీసుకెళ్లేందుకు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారని, ప్రభుత్వ అధికారులు, రక్షణ సిబ్బంది, ఇంజినీర్లు, జియోలాజిస్టులు, మరియు అనుభవజ్ఞులైన రెస్క్యూ టీమ్‌లు సమన్వయంతో పని చేస్తున్నట్లు వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరికరాలు, డ్రిల్లింగ్ మెషిన్లు, సెన్సార్లు, రోబోటిక్ పరికరాలు వంటి సాధనాలను వినియోగించి సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ యంత్రాంగం, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీమ్, ఆర్మీ, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్,ర్యాట్ హోల్ మైనర్స్,కడావర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, దక్షిణ మధ్య రైల్వే, జిఎస్ఐ, జలవనరుల శాఖ, మరియు ఇతర సంబంధిత విభాగాలు ఒకటిగా పని చేస్తూ సహాయక చర్యలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.



## ఎమ్మెల్యే వంశీకృష్ణను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మార్చి 18:**

అచ్చంపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనారోగ్యముతో బాధపడుతూ హార్ట్ బైపాస్ సర్జరీ చేయించుకోవడంతో ఈ విషయము తెలుసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోమవారం రోజున స్టార్ హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వంశీకృష్ణ ఆరోగ్యము కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నాను అని అదేవిధంగా స్టార్ హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి వంశి కృష్ణ యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క స్టార్ హాస్పిటల్‌కి వెళ్లి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని పరామర్శించడం జరిగినది.



## ఈదుగా కబ్రాస్తాన్ బౌండ్రి వాల్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో మున్సిపల్ కమిషనర్ శంకుస్థాపన

**సంగారెడ్డి, (నేటి ఫోకస్‌న్యూస్/స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి)-మార్చి 18:**

సదాశివపేట పట్టణం ముస్లిం సహోదరుల కోరిక మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహాయంతో పట్టణంలోని ఈదగా, కబరస్థాన్కు 30 లక్షల రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ తో బౌండరీ వాల్ నిర్మించడానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ ఉమా మరియు ఇంజినీర్ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఎండి చోటు. ఎండి లతీఫ్, సజ్జి, లైక్, హాజీ, సాబీర్, అలీమ్, రహమత్, ఖదీర్ వాజిద్ వసీం తోపాటు మత పెద్దలు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## వెంకటాపురంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సిడిసి చైర్మన్ గడిల రామ్‌రెడ్డి

**సంగారెడ్డి, (నేటి ఫోకస్‌న్యూస్/స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)-మార్చి 18:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణము వెంకటాపురం గ్రామంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో వెంకటాపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఇరవై ఒక్క లక్ష 25వేలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న, తాజా మాజీ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కృష్ణ, వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి ముగ్దుమ్ పటేల్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆశి రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగులపల్లి ప్రభు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీన్, చింటూ గౌడ్, బింబాదర్ చారి, భీమ్ సేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు





అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్

అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గత కొన్ని రోజులుగా అనారోగ్యముతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతున్న విషయం తెలియడంతో అభిమా నులు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొందాం మల్లికార్జున బృందం మంగళవారం రోజున అచ్చంపేట పట్టణంలోని ఆంజనేయ స్వామి మరియు సాయిబాబా దేవాలయాల్లో అభిషేకము అర్చన పూజా కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా పేద ప్రజల దేవుడు ఆశాజ్యోతి అభివృద్ధి ప్రగాఢ దాత డాక్టర్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని అభిమానులు కోరుకోవడం జరిగినది. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని శిఖరాల గుట్టలో వెలసినటువంటి అభయాంజనేయ స్వామి సన్నిధిలో అస్త సూత్రధాలు దండకంతో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వామి తులసిరాం నాయక్ రావుల కృష్ణయ్య గురు స్వామి గోపాల్ పూజారి అచ్చంపేట కాంగ్రెస్ నాయకులు మెగావత్ శక్రు మనీ మనీ పెద్ద పుల్లయ్య సోషల్ మీడియా ఇన్చార్జి సాయిబాబా రావుల మహేష్ తదితరులు పాల్గొనడం జరిగినది.

**మద్దిమడుగులో ప్రత్యేక పూజలు చేసి 108 కొబ్బరికాయలు కొట్టిన కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య**

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ త్వరగా కోలుకొని అచ్చంపేట అభివృద్ధికి తోడ్పాటు నచ్చే ప్రజల ఆరోగ్యం బాగుండాలని నిత్యము కోరుకునే వ్యక్తి ఎమ్మెల్యే వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలిసిన పబ్బతి ఆంజనేయస్వామి ప్రత్యేక పూజలు చేసి 108 కొబ్బరికాయలు కొట్టడం జరిగినది.

# బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినా రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**– బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 18



తెలంగాణ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసినా రాష్ట్ర ప్రభుత్వానికి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చెక్కులు వంశీకృష్ణ అదేవిధంగా బిల్లుకు మద్దతు పలికిన అన్ని రాజకీయ పార్టీలకు ప్రకటన ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ బీసీలకు విద్య ఉద్యోగ ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోద పొందడం అర్హనీయమని హర్షం వ్యక్తం చేయడం జరిగినది ఈ బిల్లు భవిష్యత్రాలకు వెన్నుముక లాంటిదని ప్రతి బహుజనుడు గుండెల నిండా ఆనందాన్ని నింపుకునే చరిత్ర ఆత్మక బిల్లు అని అడిగాడు

# గిరిజన సంక్షేమ శాఖ పనిచేస్తున్న సిఆర్టిల క్యాలెండర్ ఆవిష్కరణ



**– తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా**

**– ఆవిష్కరించిన ఏసీఎం నీ తిరుపతయ్య,**

**– టి డబ్ల్యూ టి యు జిల్లా అధ్యక్షుడు లింగస్వామి**

ఫోకస్ న్యూస్,నాగర్ కర్నూలు

నాగర్ కర్నూలు జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజగోపాల్ ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్ను ప్రచురించి అచ్చంపేట పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ఎందు పాఠశాల హెడ్మాస్టర్ టి డబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు లింగస్వామి, అదేవిధంగా బాణాల గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ నాగర్ కర్నూలు జిల్లా ఏసీఎంఓ డి తిరుపతయ్య చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఏసీఎంఓ తిరుపతయ్య జిల్లా అధ్యక్షుడు లింగస్వామి మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరూ గిరిజన కుటుంబాలకు మరియు అన్న గారికి నా వర్గాలకు చెందిన వారే ఉంటారు కాబట్టి మనమందరము సమిష్టిగా కలిసి పనిచేసి ఈనెల 21 నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులకు మంచి మార్కులు వచ్చే విధంగా సలహా సూచనలు ఇచ్చి నాగర్ కర్నూలు జిల్లాకు మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, కోశాధికారి రాజు, ఉపాధ్యాయులు పాండు, శంకర్, మోతిలాల్, సుధీర్, జల్ సింగ్, పర్వతాలు అదేవిధంగా డైలీవెజ్ వర్కర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

## రిలే నిరవధిక దీక్షలు ప్రారంభం

ఫోకస్ న్యూస్, నర్సింహులపేట

తెలంగాణ అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నర్సింహులపేట మండల ఇంచార్జి అయినాల వెంకన్న మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరవధిక దీక్షలను MSP మండల అధ్యక్షులు దూరు శ్రీపాల్ మాదిగ ,నర్సింహులపేట మండల ప్రధాన కార్యదర్శి కొమిరె ఉపేందర్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ధర్మరపు వీరన్న ,మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు సారయ్య, వెంకటేష్ ,ఉప్పలయ్యా ,ఉస్సేన్ ,కొమిరె మహేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ యొక్క రిలే నిరవధిక దీక్షలో పాల్గొన్నారు.

# బొడ్రాయి పండుగ కార్యక్రమానికి రజక సేవా సంఘం తరపున విరాళం

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 18



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో నిర్వహించే అచ్చంపేట మన బొడ్రాయి కార్యక్రమానికి అచ్చంపేట పట్టణంలో నివాసముంటున్న రజక వర్గానికి చెందిన కుటుంబంలో అన్ని కలిసి రజక సేవా సంఘం ఆధ్వర్యంలో డబ్బులు జమ చేసి ఒక లక్ష రూపాయలను బొడ్రాయి పండుగ కమిటీకి అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులకు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో నిర్వహించే ఏ కార్యక్రమానికైనా రజక సేవా సంఘం తరపున అన్నివేళలా ప్రతినిత్యం వహిస్తామని తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా బొడ్రాయి పండుగ కమిటీ సభ్యులు రజక సేవా సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సాయి నగర్ రెండో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# చన్న బసవేశ్వర ఆలయానికి డాక్టర్ విజయ్ కుమార్ షెట్కార్ విరాళం అందజేత

ఫోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి )
సంగారెడ్డి జిల్లా మార్చి 18



సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలోని మా వినేల్లి గ్రా మంలో నూ తనంగా నిర్మిస్తున్న శ్రీ చెన్నబసవేశ్వర ఆలయానికి డాక్టర్ విజయ్ కుమార్ షెట్కార్ వారి స్వగృహంలో రూ 1,51,000 (అక్షరాల ఒక లక్ష యాభై ఒకటి వైలు) విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మనోహర్ రావు పాటిల్, మాజీ సర్పంచ్ బస్వ రాజ్ ,గణపతి, జగప్ప, హన్మంత్ రావు పాటిల్ , చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణా రెస్టారెంట్ కు 5 వేల రూపాయలు జరిమానా విధించిన మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 18**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రధానదారిపై అచ్చంపేట పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి శ్రీకృష్ణ రెస్టారెంట్ లో నాణ్యత లోపాలు పాటించడంలో విఫలమై వినియోగదారుడు బిర్యానీ పార్సెల్ తీసుకెళ్లి చూడగా కుళ్ళిన చికెన్ ముక్కలు రావడంతో చదువురా వినియోగదారులు తమకు మంగళవారము ఫిర్యాదు చేశారని మున్సిపల్సరి ఇన్స్పెక్టర్ తెలిపారు ఈ మేరకు తనిఖీలు చేసే పరిసరాలను పరిశీలించగా నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని నిర్ధారించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీ




కృష్ణా రెస్టారెంట్ కు 5000 రూపాయలు జరిమానా విధించి. మరల నాణ్యత ప్రమాణాలు పాటించని యెడల ఈ రెస్టారెంట్ ను సీల్ చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగినది.



## కోటి కాంతుల్లో వెలుగుతున్న తునికి నల్ల పోచమ్మ

**నేటి ఫోకస్ న్యూస్ కౌడిపల్లి**

మార్చి 18 కౌడిపల్లి మండల కేంద్రంలోని తునికి గ్రామ శివారులో వెలిసినటువంటి నల్ల పోచమ్మ జాతరలో భాగంగా రెండవ రోజు అగ్గి గుండాలు, బోనాలు, శివ సతుల నృత్యాలు, పోతరాజుల నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకర్షణీయంగా నిలిచాయి ఆలయ పూజారి శివప్ప పంతులు విగ్నేష్ పూజలు ఎంతో వైభవంగా అలంకరించి పూజలు నిర్వహించడం జరిగింది, ఎస్సై రంజిత్ రెడ్డి ఏఎస్ఐ శ్రీనివాస్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు అని తెలిపారు, ఆరోగ్య శాఖ ద్వారా ప్రతిమ చికిత్స అత్యవసర మరియు అత్యవసర కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తుల ఇబ్బందులను తగ్గించారు, రేపు మూడవరోజు బుధవారం బండ్ల ఊరేగింపు ఉంటుందనీ ఈవో రంగారావు , వెంకటరెడ్డి, మరియు గ్రామ పెద్దలు తెలిపారు



## చన్న బసవేశ్వర ఆలయానికి మోర్గె రమేష్ తండ్రి చెన్నప్ప విరాళం అందజేత

**ఫోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) సంగారెడ్డి జిల్లా మార్చి 18**

సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలంలోని మావినేల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ చెన్నబసవేశ్వర ఆలయానికి మోర్గే రమేష్ తండ్రి పేరు చెన్నప్ప గ్రామం ఖానాపుర్ తాలూకా ఔరాద్ ఆలయనికి మొత్తం ఎంత అయితే అంత మార్బుల్ మరియు గ్రానైట్స్ ఇస్త అని ఒప్పుకోవడం జరిగింది దీని అంచనా రూ 2,51,000 అక్షరాల రెండు లక్షల యాబై ఒకటి వైలు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మనోహర్ రావు పాటిల్, గణపతి, జగప్పు,జబ శర్నప్ప, విర్ శెట్టి ,శిల్పికళ్ళ అమోల్ బాబు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## జెపిఎల్ సీజన్ 4 విన్నర్ ఆర్యన్ పవర్ హీటర్స్

### – రన్నర్ జగినీ జేత్య 11 నాయక్

**నేటి ఫోకస్ న్యూస్, అచ్చంపేట నియోజకవర్గం**

అచ్చంపేట నియోజకవర్గం ప్రజల మండలం జ్యోతి నాయక్ తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన జ్యోతి నాయక్ తండ ప్రీమియం లీగ్స్ సీజన్ 4 టోర్నమెంట్లో మంగళవారంతో ముగియగా సీజన్ 4 లో ఆర్యన్ పవర్ హిటర్స్ విన్నర్ గా నిలువగా, జగన్ని జగిత్యాల నిలవడం జరిగినది. వీరికి డిప్యూటీ సర్పంచ్ సాయిరాథోడ్, మధుర మండలం మాజీ జడ్పిటిసి రాంబాబు నాయక్ గ్రామ పెద్దలు గుండె నాయక్ జ్యోతినాయక్ చేతుల మీద బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. మొదటి ప్రైజ్ మనీ 20,000 సెకండ్ ప్రైజ్ మనీ 15000 గా గెలుపొందిన క్రీడాకారులకు బహుమానంగా ఇవ్వడం జరిగినది. అదేవిధంగా బెస్ట్ బ్యాట్ మెన్ ఆర్ సంతోష్ బెస్ట్ బౌలర్ జైపాల్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఆర్ గణేష్ సులువుగా వారి క్రీడా నైపుణ్యాన్ని చాటుకోవడం జరిగింది. అదేవిధంగా జెపిఎల్



సీజన్ 4 నిర్వహణకు గ్రౌండ్ దాతగా నిలిచిన సోమ్లా నాయక్ సన్స్ పెద్దభాన్యా దేవుల లోక్య తిరుపతి బాల్య నాయక్ గుండ్య నాయక్, మరియు ఈ టోర్నమెంట్ మొత్తానికి సహకరించి 86 మంది క్రీడాకారులకు డ్రస్సులు అదేవిధంగా ప్రైజ్ మనీ స్పాన్సర్ చేసిన సాయిరాథోడ్, సెకండ్ ప్రైజ్ మనీ స్పాన్సర్ గా పదరమాజీ జడ్పిటిసి రాంబాబు నాయక్, మరియు ఈ సీజన్ 4 టోర్నమెంట్ మొత్తానికి మేనేజ్మెంట్లుగా మత్రు నాయక్ సురేష్ రమేష్ కుమార్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

**నేటి ఫోకస్ న్యూస్ కౌడిపల్లి**



మార్చ్ 18 కౌడిపల్లి మండల కేంద్రంలోని కొట్టాల గ్రామంలో నూతనంగా నిర్మించబడిన హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిట సునీత లక్ష్మారెడ్డి పూజలో పాల్గొన్నారు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ స్థానిక మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, గౌరెడ్డి, నరహరి, ఎల్లం, బెంది రాజయ్యు, మాజీ సర్పంచ్ పద్మయ్యు, శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ దుర్గారెడ్డి, దివ్య మైపాల్ రెడ్డి,పోలా నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## కౌడిపల్లి మండల కేంద్రంలోని గ్రామదేవతల ద్వితీయ వార్షికోత్సవం

**నేటి ఫోకస్ న్యూస్ కౌడిపల్లి**



మార్చ్ 18 కౌడిపల్లి మండల కేంద్రంలో వెలసిన ధ్వసాంజనేయ స్వామి, శ్రీ పోచమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయాల ద్వితీయ వార్షికోత్సవంలో న ర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలు ముల మదన్ రెడ్డి సుజాతమ్మ దంపతుల సహకారంతో ఆంజనేయస్వామి గుడి వద్ద పూజలు నిర్వహించారు తథానంతరం అన్న ప్రసాద విస్తరణ చేయడం జరిగింది ఈ పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగింది అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది

# చరిత్రను సృష్టించిన చరిత్రకారుడు... మాదిగల పక్షపాతి.. సీఎం రేవంత్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్... హెచ్ ఆర్ మోహన్

**నేటి ఫోకస్ న్యూస్, (మార్చి 18) హైదరాబాద్:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్ ఆర్ మోహన్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముందర పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా హెచ్ ఆర్ మోహన్ మాట్లాడుతూ.. 30 సంవత్సరాల మాదిగ జాతి ఆశను ఆకాంక్షను కలను సాకారం చేస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకొని చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ



రోజుగా నిలిచిపోతుంది ఎందుకంటే విప్లవాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపి ఏబీసీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఒక చరిత్రను సృష్టించిన చరిత్రకారుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మాదిగజాతి ఔన్నత్యాన్ని పెంచి జాతి ఆకాంక్షలను నెరవేరుస్తున్న మన బాహుబలి ,సాహస వీరుడు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,మరియు ఈ యొక్క బిల్లుకు మొదటినుండి కర్త కర్మ క్రియ ప్రధాన భూమిక పోషించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ,మరియు క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.